క్లుప్తంగా

మందుబాబులకు రూ.52 వేల జరిమానా

పీఎం పాలెం: మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కిన వారికి న్యాయస్థానం రూ.52 వేలు జరిమానా విధించింది. పీఎం పాలెం ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం... జాతీయ రహదారిపై తనిఖీల్లో పోలీసులకు చిక్కిన 21 మంది వాహనదారులను న్యాయమూర్తి ముందు హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకూ మొత్తం రూ.52 వేలు జరిమానా విధించారు. మరో కేసులో మద్యం సేవించి వాహనం నడిపిన కొమ్మాదికి చెందిన జి.వెంకటరమణకు ఏడు రోజుల జైలు శిక్ష, రూ.100 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



చెక్కు అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పీఎం పాలెం : ఇటీవల మరణించిన స్థానిక గాయత్రినగర్ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి చెందిన ఎస్‌కే జిలానీ కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ ఆర్థిక సాయంగా రూ.10 వేలు చెక్కు మంగళవారం వైఎస్సార్ సీపీ 6వ వార్డు నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, జామి శివకుమార్, పోతిన ప్రసాద్, కాలనీ నాయకుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ



గంభీరంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఆనందపురం : మండలంలోని గంభీరంలో మంగళవారం వైఎస్సార్ జగనన్న కాలనీ ఇళ్ల పట్టాలను 250 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అందరూ శాశ్వతంగా ఇళ్లు నిర్మించుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం నెరవేర్చాలన్నారు. స్థానికులు స్థలాలు విక్రయించుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో వీఆర్వో దేవరాజ్, కార్యదర్శి చలపతిరావు, నాయకులు బొట్టా రామకృష్ణ, ఉప్పాడ సూరిబాబు, ముసలయ్య, సత్యవేణి, గోవింద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

277 పశువులకు ఉచిత వైద్య పరీక్షలు



నమ్మివానిపాలెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న పశు వైద్య సిబ్బంది

తగరపువలస : భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ నమ్మివానిపాలెంలో మంగళవారం దివీస్ లేబొరేటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో 277 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని సందర్శించిన పశు సంవర్థకశాఖ రీజినల్ డైరెక్టర్ కరుణాకర్, ఏడీ బీవీ రమణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై పశువుల యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక పశు వైద్యాధికారి మేరీ ప్రశాంతి ఆధ్వర్యంలో సిబ్బంది అన్నవరం, పెదనాగమయ్యపాలెం, చిప్పాడ నుంచి తీసుకొచ్చిన పశువులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో దివీస్ యాజమాన్యం రూ.1.73 లక్షల విలువైన మందులు అందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు వెంపాడ సూరిబాబు, రాజారావు, చుక్క శివాజీ, రామసూరి, దుర్గారావు, దివీస్ ప్రతినిధులు డి.సురేష్‌కుమార్, ఎ.శ్రీనివాస్, కె.నరసింహ పాల్గొన్నారు.

మరోమారు జగనే సీఎం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు



మహిళను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి

తగరపువలస : రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులంతా విజయఢంకా మోగిస్తారని... ముఖ్యమంత్రిగా విశాఖలో జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. చిట్టివలస బంతాట మైదానంలో విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త బొత్స ఝాన్సీలక్ష్మితో కలిసి మహిళా దినోత్సవం మంగళవారం జరిపారు. ఈ సందర్భంగా జెడ్పీ కనకమహాలక్ష్మి, ఎంపీపీ మజ్జి ప్రియాంక శారద, వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, వెటరన్ క్రీడాకారిణి కందుకూరి లావణ్య, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, వైఎస్సార్ సీపీ 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి, పార్టీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి, వైద్యురాలు చొక్కాపు పద్మావతి నాయుడు, తదితరులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ రాజధాని అయితే భీమిలి నుంచే సీఎం వైఎస్ జగన్ పరిపాలన సాగిస్తారన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. దేశంలో ఎవరూ చేయలేని విధంగా రాష్ట్రంలో మహిళలకే సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. కులం కోసం, డబ్బున్నోళ్ల కోసం చంద్రబాబు పనిచేస్తే పేదవారి కోసం జగనన్న కష్టపడుతున్నారన్నారు. అనంతరం ఆయన భీమిలి జోన్‌లోని లబ్ధిదారులకు వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.15.48 కోట్ల చెక్కు అందించారు.

వైఎస్సార్ సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో మహిళలంతా ఆర్థిక స్వావలంబన సాధించగలుగుతున్నారని మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. అధర్మంతో కూడిన కౌరవ పక్షం లాంటి ప్రతిపక్షాలు... పేదల పక్షాన పోరాడుతున్న పాండవ పక్షానికి చెందిన సీఎం వైఎస్ జగన్‌పైకి వస్తున్నారన్నారు. ఈ యుద్ధంలో జగనన్న అర్జునుడైతే మోదీ భీష్ముడు, పవన్ కర్ణుడు వంటి వారని అభివర్ణించారు. చివరకు పాండవులదే విజయమన్నారు. అరచేతిని అడ్డం పెట్టి సూర్యుడిని ఆపలేనట్లే... టీడీపీ, జనసేన కలిసి వైఎస్సార్‌సీపీ విజయాన్ని అడ్డుకోలేవన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం సీఎం జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం వుందని, ఇందుకు అన్ని వర్గాల ప్రజలూ సహకారం అందించాలని కోరారు. పార్టీ పరిశీలకుడు పసుపులేటి బాలరాజు మాట్లాడుతూ విశాఖ ఆర్థిక రాజధాని కావడానికి అన్ని రకాల రవాణా సదుపాయాలు, వనరులు వున్నాయన్నారు. నిన్నటి వరకు నిద్రపోయిన ప్రతిపక్షాలు ఎన్నికల కోసం వైఎస్సార్‌సీపీపై బురద జల్లుతున్నాయన్నారు. కార్యక్రమంలో రీజినల్ యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, కార్పొరేటర్ డి.ఏడుకొండలు, ఎంపీపీ కె.రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, శిల్లా కరుణాకరరెడ్డి, వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, చిల్ల భాస్కరరెడ్డి, అల్లిపల్లి నరసింగరావు, బంటుపల్లి మణిశంకరనాయుడు, జీవీ రమణ, ఉప్పాడ నాగేశ్వరరావు, కొప్పల రమేష్, వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, చిల్ల బాబయ్యరెడ్డి, చిప్పాడ వెంకటేష్, జీరు సుజాత, చిల్ల ప్రమీల, పందిరి విజయ్, సిమ్మల ప్రసన్న, గంద్రేటి ఈశ్వరరావు, మునకాల ఆదినారాయణ, చిల్ల సూర్యనారాయణరెడ్డి, చిల్ల గణేష్‌రెడ్డి, సరగడ శివాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ



కొబ్బరికాయల అలంకరణలో సంతపేట కొత్తమ్మతల్లి



తాటితూరు పైడితల్లమ్మ

తగరపువలస : జీవీఎంసీ ఒకటో వార్డు సంతపేట కొత్తమ్మతల్లిని మంగళవారం రాయల్ రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో కొబ్బరి కాయలతో అలంకరించారు. సంతపేటకు చెందిన సరగడ వెంకట సన్యాసిరావు, పార్వతి సహకారంతో ఈ అలంకరణ చేశారు. ఈ అలంకరణను భీమిలి మండలం చిప్పాడకు చెందిన సాడి కుమార్, తాళ్లవలసకు చెందిన బోని ఈశ్వరరావు, సంతపేటకు చెందిన దుంప శంకరరావు పూర్తి చేశారు. ఆలయం వద్ద వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి, పద్మ ప్రసాదాలు పంపిణీ చేశారు.

భీమిలి మండలం తాటితూరుకు చెందిన పైడితల్లమ్మను మంగళవారం పూలదండలతో అలంకరించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

ఏబీవీపీ జాతీయ మహాసభలు ప్రారంభం



మహాసభలను ప్రారంభిస్తున్న ప్రతినిధులు

తగరపువలస : ఏబీవీపీ జాతీయ మహాసభలు మంగళవారం చిట్టివలస బొగ్గురోడ్డులోని ఎస్ఆర్ఎస్ ఫంక్షన్ హాలులో ప్రారంభమయ్యాయి. ఈ సభలను రాష్ట్ర కార్యసమితి సభ్యుడు లొడగల అచ్చిబాబు ప్రారంభించగా ముఖ్య అతిథిగా ప్రాంత సహ సంఘటన మంత్రి గుడిపాటి సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థ ఏబీవీపీ అన్నారు. ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచార ప్రముఖ్ తమ్మిన నరసింగరావు మాట్లాడుతూ దేశ భక్తి కలిగిన యువతీ యువకులు కొంత సమయం సమాజానికి కేటాయిస్తూ జాతీయ పునర్నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంఘటన మంత్రి సురవరపు సాయికుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి లీలా శంకర్, జిల్లా కన్వీనర్ నితిన్, తదితరులు పాల్గొన్నారు.

'దివ్యాంగ సురక్ష'పై అవగాహన



దివ్యాంగ సురక్షపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కొమ్మాది: సాగర్‌నగర్ ప్రభుత్వ అంధ బాలికల పాఠశాలలో ఆరిలోవ పోలీసులు 'దివ్యాంగ సురక్ష'పై మంగళవారం అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దిశ యాప్‌నకు కొనసాగింపుగా దిశ దివ్యాంగ సురక్ష యాప్‌పై అవగాహన కల్పించారు. దివ్యాంగ సురక్ష టోల్‌ఫ్రీ నంబర్ 73374 34422 ద్వారా దివ్యాంగులు ఆపదలో ఉన్నప్పుడు వీడియో కాల్, లేదా వీడియో సందేశంతో పోలీస్‌లకు సమాచారం అందిస్తే తక్షణమే స్థానిక పోలీసులను అప్రమత్తం చేస్తామన్నారు. దివ్యాంగుల సమస్యల కోసం ప్రతీ నెల 2, 15 తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి 12 వరకు 7337434422 నంబర్‌లో నిపుణులను అందుబాటులో వుంచి దివ్యాంగుల సమస్యలపై తక్షణమే స్పందిస్తామని తెలిపారు.

ఇందుకోసం సైన్ లాంగ్వేజ్ నిపుణుల బృందాన్ని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పాఠశాలల్లో సోషల్ ఆడిట్ జరపాలి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో గౌరీ శంకర్

పద్మనాభం: ప్రతి పాఠశాలలోనూ సోషల్ ఆడిట్ చేయాలని డిప్యూటీ డీఈవో గౌరీ శంకర్ సూచించారు. సోషల్ ఆడిట్‌పై మండలంలోని ఆర్‌వీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13లోగా సోషల్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. పాఠశాలల పనితీరును మూల్యాంకనం చేయడానికి సోషల్ ఆడిట్ ఉపయోగపడుతుందన్నారు. ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో పి.రమణ, డీసీఈబీ కార్యదర్శి ఎంవీ కృష్ణకుమార్, ఆర్‌వీపురం హైస్కూల్ హెచ్‌ఎం వి.శంకరరావు, రిసోర్సుపర్సన్లు కె.సత్యనారాయణ, ఎస్.సత్యారావు పాల్గొన్నారు.

పీఎం ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కాలి

పీఎం ఎక్స్‌లెన్సు అవార్డు విశాఖ జిల్లాకు దక్కాలని డిప్యూటీ డీఈవో గౌరీశంకర్ సూచించారు. మండలంలోని ఆర్‌వీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్ ప్రోగ్రాంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పీఎం ఎక్స్‌లెన్స్ అవార్డుకు 25 పాఠశాలలను ప్రతిపాదించారన్నారు. వాటిలో పద్మనాభం మండలంలోని ఆర్‌వీపురం, రెడ్డిపల్లి, పాండ్రంగి హైస్కూళ్లు వున్నాయని తెలిపారు. అవార్డుకు ఎంపికైన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఎంఈవో పి.రమణ, డీసీఈబీ బోర్డు కార్యదర్శి ఎం.వి.కృష్ణ కుమార్, పాఠశాల హెచ్‌ఎం వి.శంకరరావు పాల్గొన్నారు.

మహిళలను మహారాణులను చేశాం



లబ్ధిదారులకు నమూనా చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు

కొమ్మాది: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలతో మహిళలను మహారాణులను చేశారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 5వ వార్డు మారికవలస రాజీవ్ గృహకల్పలో వైఎస్సార్ చేయూత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.11.57 కోట్ల నమూనా చెక్కు మహిళలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు సున్నా వడ్డీకే రుణమాఫీ చేస్తానని చెప్పి మహిళలను మోసం చేశాడని గుర్తు చేశారు. మరలా ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాయ మాటలు చెప్పడానికి వస్తారని, వారి మాటలు నమ్మొదని సూచించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు, అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతు, నాయకులు జేవీఎస్ రెడ్డి, పోతిన సురేష్, రజిని, ముచ్చు రామారావు, పోతిన పాత్రుడు, బి.శ్రీనివాస్, అప్పన్న, మన్యాల సోంబాబు పాల్గొన్నారు.

ఆటస్థలాల అభివృద్ధి

తగరపువలస : భీమిలి మండలం దాకమర్రి రఘు విద్యాసంస్థల ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మంగళవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మొక్కలు నాటారు. ప్రోగ్రాం అధికారులు బీఎస్ వెంకటరెడ్డి, ఎస్.క్రాంతికుమార్ ఆధ్వర్యంలో వలంటీర్లు ఆటస్థలాలు అభివృద్ధి చేశారు. అనంతరం విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చారు. చివరగా వలంటీర్లతో 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు నిర్వహించారు. రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు, డైరెక్టర్ రాహుల్, ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాస్‌పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు సిద్ధమవ్వాలి

పద్మనాభం: పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని ఎంపీపీ కంటుబోతు రాంబాబు సూచించారు. మండల విద్యా శాఖ కార్యాలయంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో పి.రమణ, డీసీఈబీ కార్యదర్శి ఎం.వి.కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరం నేడు

తగరపువలస : జీవీఎంసీ ఒకటో వార్డు బాలాజీనగర్ సచివాలయం ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నారు. ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, మందులు తీసుకోవాలని జెడ్పీ కనకమహాలక్ష్మి కోరారు. అవసరమైతే కార్పొరేట్ ఆస్పత్రులకు సిఫారసు చేస్తామన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ వ్యవస్థాపక దినోత్సవం



వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి



సంతపేటలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న జీవీ రమణ, నాయకులు



క్రికెట్ స్టేడియం సమీపంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తగరపువలస : వైఎస్సార్‌సీపీ 14వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం భీమిలిలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరిద్దరూ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ఎజెండాగా వారి కళ్లల్లో ఆనందం చూడటానికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీని స్థాపించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రెండు సార్లు అధికారంలోకి వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొస్తే... ఆయన తనయుడు జగన్ మోహన్‌రెడ్డిపై ఆ పార్టీ అక్రమంగా కేసులు బనాయించిందన్నారు. తండ్రి ఆశయాలే స్ఫూర్తిగా జగన్ పార్టీ ప్రారంభించారన్నారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ఐదేళ్లుగా సంక్షేమ పాలన సాగస్తున్నారన్నారు. బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ టీడీపీ హయాంలో అవినీతి, లంచగొండితనం, బంధుప్రీతి కారణంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా పోయాయన్నారు. కార్యక్రమంలో రీజినల్ యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ పాల్గొన్నారు.

తగరపువలస: దేశంలోనే మిగిలిన రాజకీయ పార్టీలకు పాలనా సంబంధమైన విషయాల్లో వైఎస్సార్‌సీపీ దిక్సూచిగా మారిందని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణ అన్నారు. మంగళవారం పార్టీ వ్యవస్థాపక దినోత్సవంలో భాగంగా పార్టీ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

పీఎం పాలెం : వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం పీఎంపాలెంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక క్రికెట్ స్టేడియం సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. సీఎం జగన్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతిన సూరిబాబు, వీవీ నరసింహారావు, జామి శివకుమార్, పి.వెంకటేశ్వర రెడ్డి, బాబ్జీ, జి.వేణుగోపాల రెడ్డి, అనూష పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై జోరుగా ప్రచారం



దుక్కవానిపాలెంలో ప్రచారం చేస్తున్న నాయకులు



కొత్తవలసలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బూత్ కమిటీ ప్రతినిధులు



దిబ్బడిపాలెంలో కరపత్రం అందజేస్తున్న నాయకులు

ఆనందపురం : మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఇంటింట ప్రచారం జోరుగా సాగుతోంది. 'మేము సిద్ధం... మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఐదేళ్ల కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పాలనను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ప్రజలకు మంచి చేసే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్నే మరలా గెలిపించుకోవాలని ప్రచారం చేస్తున్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ముఖ్య నాయకులు ఇంటింటికీ తరలి వెళ్తుండడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్టా ధనలక్ష్మి, నాయకులు బంటుబిల్లి మణిశంకరనాయుడు, కాకర వెంకట రమణ, చెన్నా సత్యం, పడాల రాము, కె.చంద్రమౌళి, మరుపిళ్ల చిన్నయ్యపాత్రుడు, కూరాకుల వెంకటేష్, డోల దేవుడు, కోన శ్రీను, బీఆర్‌బీ నాయుడు, గంద్రెడ్డి శ్రీనివాస్, కోరాడ అప్పలస్వామి నాయుడు, లెంక రాంబాబు, షినగం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: జీవీఎంసీ 4, 5, 8 వార్డుల్లో 'మేము సిద్ధం... మా బూత్‌లు సిద్ధం' కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు ఉత్సాహంగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కొత్తవలసలో అప్పలరాజు, ఎండాడలో లొడగల రామ్మోహన్, నొడగల రాంబాబు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డులో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. వార్డు ప్రెసిడెంట్ వెంపాడ వెంకట రమణ, సోషల్ మీడియా కన్వీనర్ తమ్మిన అశోక్, బూత్ కన్వీనర్ కుమిలి సూర్యనారాయణ, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో తేడా చూడండి

తగరపువలస: గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో తేడా చూసి ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీల ప్రతినిధులు, గృహ సారథులు, కన్వీనర్లు కోరుతున్నారు. ఈ మేరకు మంగళవారం భీమిలి అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా ఇంటి యజమానులకు ఈ అయిదేళ్లలో అందిన లబ్ధిని వివరించారు. భీమిలి అప్పికొండ వీధిలో కన్వీనర్ రాంభుక్త దేవి, రాంభుక్త ప్రభాకర్‌నాయుడు, బోని సంజీవరావు, సంకురుభుక్త రమేష్, ఎచెర్ల హరి, ఎం.ఆదిలక్ష్మి, టి.లక్ష్మణకుమార్ ప్రచారం చేశారు. తగరపువలస గ్రంథాలయ వీధిలో జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి, కంచుబోయిన వెంకటరావు, వాసుపల్లి నరేంద్ర, బొట్ట రమణ, కొయ్య వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

చిట్టివలస పెరికివీధిలో మహిళ అధ్యక్షురాలు జీరు సుజాత, జీరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. భీమిలి మండలం లక్ష్మీపురంలో వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, సర్పంచ్ లచ్చుబుగత జగదీశ్వరరావు, కరుభుక్త వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. సత్యనారాయణపేటలో తెడ్లాపు అప్పలరాజు, సరగడ నాగిరెడ్డి పాల్గొన్నారు. సంతపేటలో జగన్నాథ ఎల్లాజీ, చిల్ల ప్రమీల, చేట్ల అప్పలసూరమ్మ తదితరులు పాల్గొన్నారు.



చిట్టివలసలో జీరు సుజాత ఆధ్వర్యంలో ప్రచారం



లక్ష్మీపురంలో వైస్ ఎంపీపీ బంగారునాయుడు, సర్పంచ్ జగదీశ్వరరావు ప్రచారం



ప్రచారం చేస్తున్న వెంకటరమణ, తదితరులు



గ్రంథాలయవీధిలో జిల్లా మహిళ అధ్యక్షురాలు ప్రశాంతి, తదితరుల ప్రచారం



కుసులువాడలో ఇంటింటా ప్రచారంలో నాయకులు



ఎండాడలో బూత్ కమిటీ ప్రతినిధుల ప్రచారం